# నినాదం

నిఖార్సైన జర్నలిజం

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్

మంగళవారం, ఆగస్టు 18, 2026

పేజీలు : 8


## ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి



**పటాన్చెరు, ఆగస్ట్ 17,(నినాదం):** పటాన్‌చెరు: ప్రజలకు జవాబుదారీగా ఉం టూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు అంకితభావంతో పనిచేయా లని నోడల్ అధికారి, ఎంపీడీవో యాదగి రి సూచించారు. సోమవారం పటాన్‌చెరు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడు తూ ప్రజల నుంచి వచ్చే వినతులను అధికారులు ఓపికగా స్వీకరించి, సాధ్యమైనంత వరకు క్షేత్రస్థాయి లోనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రజావాణి కేంద్రంలో శాఖల వారీగా ప్రత్యేక కౌంటర్లు, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉంచడంతో పాటు దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు వ్యవసాయ, ఉద్యాన, విద్య, వైద్య, పశుసంవర్ధక, పంచాయతీరాజ్, విద్యుత్, మత్స్య, గృహ -మిగతా 2లో

## కలెక్టరేట్ ప్రజావాణిలో
## 39 వినతులు స్వీకరణ

-అడిషనల్ కలెక్టర్ పాండు



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం):-** ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సంబంధిత అధికారు లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.జిల్లాలో మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నేటి ప్రజావాణిలో జిల్లావ్యాప్తంగా మొత్తం 56 ఫిర్యాదులు, వినతులు అందాయని తెలిపారు. వీటిలో కలెక్టరేట్‌లో 39, సంగారెడ్డి డివిజన్‌లో 10, జహీరాబాద్ డివిజన్‌లో 04, నారాయణఖేడ్ డివిజన్‌లో 02, వినతులు అందగా, అందోల్ డివిజన్‌లో ఒక్క ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు.అందిన వినతులు ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్ కాలుష్య నియంత్రణ మండలి, సంక్షేమ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం) :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం సరికాదని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ ఇవ్వాలి. రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు సహితం అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

**జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు.**

అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్న ప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నా యని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అంది స్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు.**

సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్టపరమైన మార్గాలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవా లని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. విధి నిర్వహణలో, ఇతర కారణాలతో మరణిం చిన జర్నలిస్టుల కుటుంబాలను ఈ పథకం లో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేకంగా సహాయం, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు.

**ప్రకటనల పెండింగ్ బిల్లులు చెల్లించాలి....**

చిన్న, మధ్యతరహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్ మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు.

**రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్.....**

సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలు ఎంతవరకు చదువుకున్నా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం -మిగతా 2లో

## ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తులను
## క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 17 (నినాదం):** ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా-మిగతా 2లో



# కేసీఆర్ పాలన లోక కళ్యాణం

- రేవంత్ రెడ్డి పాలన రెంటికీ చెడ్డ రేవడి
- కళ్యాణ లక్ష్మి పథకం నిలిపివేత పై నిరసనలు ఆందోళనలు
- మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ



**ఎల్బీనగర్, ఆగస్ట్ 17,(నినాదం):** గతంలో కేసిఆర్ పాలన తెలంగాణలో లోక కళ్యాణంగా ఉండేదని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దివాలా కోరుతున్నాంగా కనపడుతుంది అని ఆయన విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పథకం నిలిపివేత కు నిరసనగా ఎన్టీఆర్ నగర్ ఎదురుగా విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై బీఆర్ ఎస్ శ్రేణులు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనకు -మిగతా 2లో

## ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**నిర్మాణం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా సంక్షేమ శాఖల అధికారులు, అటవీ అధికారులు, అంగన్‌వాడీ పర్యవేక్షకులు, స్థానిక పోలీసు అధికారులు హాజరుకావాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్య, పూర్తి చిరునామా, ఫోన్ నంబరు పేర్కొంటూ సమర్పించే లిఖితపూర్వక వినతులను స్వీకరించిన వెంటనే సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి వినతిని నమోదు చేసి సంఖ్యను కేటాయిస్తున్నామని, ఆ సంఖ్య ఆధారంగా తమ ఫిర్యాదు పరిష్కార స్థితిని ప్రజలు తెలుసుకోవచ్చని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఏడు వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ షఫీ, పురపాలక కమిషనర్లు అజయ్‌రెడ్డి, వెంకట కిషన్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తులను...

**మొదటి పేజీ తరువాయి.** పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 అర్జీలను అధికారులకు సమర్పించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, భూసంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి పౌర సమస్యలు, ఆసరా పింఛన్లు ఇతర సంక్షేమ పథకాల పై దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని శాఖల జిల్లా అధికారులు (డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్), కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై.....

**మొదటి పేజీ తరువాయి....** అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు.మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో–కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలన లోక కళ్యాణం

**మొదటి పేజీ తరువాయి....** దిగారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలన రెంటికీ చెడ్డ రేవడిగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలకు అసహనం పెరుగుతోంది అని ఆయన అభిప్రాయపడ్డారు. అర్హులైన పేద మధ్యతరగతి ప్రజలకు కళ్యాణ లక్ష్మి పథకం లక్షలాది ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆదుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఉండేదని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అర్హత ఉన్న అందరి ఆడబిడ్డలకు ఆపద్భాందవుడు మాదిరిగా కేసిఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కొనసాగిందని అరవింద్ శర్మ వివరించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం యదావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం యదావిధిగా పూర్తిగా నిలిపివేస్తే మాజీ మంత్రులు కేటిఆర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు మేరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కేసిఆర్ పాలన అంటే సంక్షేమం, అభివృద్ధి మాత్రమే ఉండేదని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటే సంక్షోభం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేయడం అని అరవింద్ శర్మ ఎద్దేవా చేశారు. తెలంగాణకు గంగి గోవులా ఉండే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పై కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి గా తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ఒక్కొకటిగా రూపుమాపే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనించాలని కోరారు. తులం బంగారం ఇవ్వక పోతే మహిళలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ తరిమి కొడతారు అని ఆయన హెచ్చరించారు. ఎన్నికలకు ముందు అధికారం లక్ష్యంగా అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తర్వాత అన్ని హామీలను గాలికొదిలేసిందని అరవింద్ శర్మ ఆరోపించారు. కేసిఆర్ చేపట్టిన ప్రజలకు ఉపయోగ పడే పథకాలను ఒక్కోఒక్కటి తొలగించడాన్ని అరవింద్ శర్మ ఖండించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం అయచితం శ్రీధర్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, పార్టీ సీనియర్ నాయకులు గొడుగు శ్రీనివాస్, కొంౖద శ్రీనివాస్, సాజిద్, కంచర్ల శేఖర్, సిద్దగోని వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్ మోహన్ రెడ్డి, వాజీద్ పటేల్, రమేష్ కురుమ, వల్లూరి రమేష్, ఊర్మిళ రెడ్డి, మురళీధర్ రెడ్డి, యాదమ్మ, జయమ్మ,, చీటూరి యాదమ్మ, కనక లక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో కెఎం.పాండు జయంతి వేడుకలు

**-సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా "దివంగత నేత కెఎం.పాండు" 81వ జయంతి వేడుకలు**




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత "కెఎం. పాండు" 81వ జయంతి కార్యక్రమం సోమవారం 132– జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వారి తండ్రిగారైన కేఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కె.ఎం. పాండు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలను స్మరించుకు న్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటి జెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నరసింహారెడ్డి, బలవంత్ రెడ్డి, పెద్ది మల్లేశం నల్ల లింగం ఆర్. మురళీ గౌడ్, జీ. నరహరి, రామన్, ఎన్. నగేష్, లక్ష్మణా చారి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు కృష్ణ గౌడ్, సుధాకర్ గౌడ్, నార్ల కంటి శంకర్, నార్ల కంటి శ్యామ్, కుంట వేణు, ఆటో బలరాం, నార్ల కంటి కుమార్, కావడి గోపాల్ రెడ్డి, నారాయణ, మధు రెడ్డి, ఇంద్రారెడ్డి, హేమలత, లావణ్య, డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ ఆధ్వర్యంలో 'మీటికెట్' యాప్ రూపకల్పన

**-ఒకే డిజిటల్ వేదికపైకి ప్రజారవాణా సేవలు**
**-ఆర్టీసీ, మెట్రో, ఆటో, క్యాబ్ సేవలు ఇకపై ఒకే యాప్‌లో**
**-ఆర్టీసీ సొంతంగా ఆటోలు నడుపుతుంది' అనే వార్తల్లో నిజం లేదు**
**-ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):** ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవ లు అందిస్తోన్న టీజీఎస్ ఆర్టీసీ రాష్ట్రంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత ఆధుని కీకరించింది. ప్రయాణీకు లకు వేగవం తమైన, సులువైన సేవలు అందించేం దుకు మీసేవ ద్వారా వినూత్నంగా 'మీటికెట్' (వీవమఱఅఎెవ్) యాప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రయాణ రంగా నికి సంబంధించిన అన్ని రకాల సేవల ను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకు రావడమే లక్ష్యంగా ఈ యాప్‌ను రూపొందిస్తున్నారు.మీటికెట్' యాప్ ద్వారా పొందే ఒకే టికెట్‌తో బహుళ ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి తెలిపారు. అందులో భాగంగా ఆర్టీసీమెట్రో ఆటోలు, క్యాబ్స్ వంటి అన్ని ప్రధాన రవాణా వ్యవస్థలు ఈ యాప్‌లో అనుసంధానమవుతాయి.



ప్రయాణీకుడు ఒకే చోట ఆర్టీసీ లేదా మెట్రో టికెట్‌తో పాటు, తన గమ్యస్థానానికి తగినట్లుగా ఆటో లేదా క్యాబ్‌ను కూడా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చున్నారు. ప్రయాణికులు చెల్లించిన రుసుమును ఆయా రవాణా విభాగాలు/భాగస్వాములకు ఎప్పటికప్పుడు ఆటోమేటిక్‌గా జమ చేసే ఆధునిక చెల్లింపుల వ్యవస్థ ఇందులో అందుబాటులో ఉంటుందని ఎండి పేర్కొన్నారు.మీటికెట్' అనేది ఒక ఉమ్మడి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా ఆటో, క్యాబ్ డ్రైవర్లతో పాటు ఇతర రవాణాదారులు భాగస్వాములుగా చేరి, ప్రయాణీకులకు నేరుగా సేవలు అందించి లబ్ధి పొందవచ్చని తెలిపారు.వినియోగదారుడు తనకు కావలసిన రవాణా విధానాన్ని ఎంచుకుని, ఒకే టికెట్/యాప్ ద్వారా సమగ్రమైన ప్రయాణ అనుభవాన్ని పొందేందుకు ఈ విధానం దోహదపడుతుంది. ప్రయాణికుడు చెల్లించిన డబ్బు ఆయా రవాణా విభాగాలకు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతుందని వివరించారు.ఆర్టీసీ సొంతంగా ఆటోలను కొనుగోలు చేసి నడుపుతుంది" అని ఇటీవల సోషల్ మీడియా, కొన్ని పత్రికలు, ఇతర వేదికల్లో జరుగుతున్న ప్రచారాలపై ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. ఆర్టీసీ స్వయంగా ఆటోలను కొనుగోలు చేయడం కానీ, వాటిని నిర్వహించడం కానీ చేయదని, భవిష్యత్తులో కూడా అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని యాజమాన్యం తేల్చిచెప్పింది. ప్రయాణీకులు, ఆటో డ్రైవర్లు ఎలాంటి అపోహలకు గురికావద్దని టీజీఎస్ ఆర్టీసీ బిసి ఎండి వై నాగిరెడ్డి వివరించారు.

## ఆమనగల్లు ప్రజావాణికి వెల్లువ.. 27 అర్జీలు స్వీకరణ



**ఆమనగల్లు, ఆగస్టు 17(నినాదం ):** ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 27 వినతులను అధికారులు స్వీకరించారు.అందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 15 అర్జీలు రాగా, వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖలకు వినతులు అందాయి. స్వీకరించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



## వృద్ధులకు అండగా లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాలు



**ఆమనగల్లు, ఆగస్టు 17(నినాదం):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్ రెడ్డి లయన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణంలోని లయన్ రామ్ రెడ్డి విజన్ సెంటర్లో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైందని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. కంటి వైద్యులు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎం చంద్రశేఖర్ 65 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 32 మందికి రామ్ రెడ్డి లయన్స్ ఆస్పత్రికి తరలించినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఏం చంద్రశేఖర్ మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలు వృద్ధులకు, కంటి చూపు మందగించిన వారికి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు తమ కండ్లను దానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. సూచి శుభ్రత పాటించి కళ్లను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ బి యాదయ్య, లయన్స్ సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాష, శిరీష ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల కేటాయింపు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**-అంజనాద్రి నగర్‌లో రూ.20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన**



**అమీన్పూర్, ఆగస్ట్ 17,(నినాదం ):** నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని నర్రేగూడెం అంజనాద్రి నగర్ కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న యుజిడి (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ వాటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. యుజిడి పనులు పూర్తయితే కాలనీ ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు, ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ వెంకటరమణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు ప్రత్యేక పూజలు



**ఆమనగల్లు, ఆగస్టు 17(నినాదం ):** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని అంగడి బజారు హనుమాన్ దేవాలయంలో నాగదేవతలకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి శ్వేతా రాము దంపతులు ఆలయానికి చేరుకుని నాగదేవతలకు పాలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగదేవతలను దర్శించుకున్నారు. పాపిశెట్టి కల్యాణి, అరవింద్‌తో పాటు పలువురు స్థానికులు పాల్గొని భక్తిని చాటుకున్నారు.

## మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కౌన్సిలర్ అనూష శ్రీశైలం మార్నింగ్ వాక్



**ఆమనగల్లు, ఆగస్టు 17(నినాదం):** అమనగల్లు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, స్థానిక కౌన్సిలర్ అనూష శ్రీశైలం మున్సిపల్ సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇదే సమయంలో కూడా సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య నిర్వహణను స్వయంగా పరిశీలించారు. పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**ఉప్పల్ నినాదం ఆగస్టు 17:-** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో సాహిత్య సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో, సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు అమ్మవారు, పోతురాజు వేషధారులతో పాటూ బోనాలను అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా డప్పు వాయిద్యాలతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బోనాల పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్ సత్యనారాయణ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ,మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ, బోనాల పండుగ మనకు భక్తి, ఐక్యత, క్రమశిక్షణ సాంస్కృతిక విలువలను గుర్తు చేస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు మన సంప్రదాయాలను గౌరవిస్తూ ముం దుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మహిళా సాధికారత విభాగం సమన్వయ కర్త డా.ఎన్ రాజశ్రీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ,సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్,మహిళా సాధికారతా విభాగం సమన్వయ కర్త డా.ఎన్ రాజశ్రీ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత,డా.ఎస్. యమునారాణి,పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్. చంద్రసాగర్,డా.పి.వెంకటేశ్వర్లు,కె.స్రవంతి, ఎల్.అనూష పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ రద్దు చేస్తే ఖబర్దార్




**వికారాబాద్, ఆగస్టు 17(నినాదం ):** నిరుపేదలకు ఆడబిడ్డల వివాహం భారం కాకూడదని దూరదృష్టితో క్షేత్రస్థాయి లో పేద ప్రజల నుండి ఎదురైనా పరిస్థితి నుండి ఆవిర్భావించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని అందుకు నిరసనగా బి ఆర్ ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు నిలిపివేతతో నిరుపేద కుటుంబాల్లో ఆందోళన మొదలైయింటదని అన్నారు. పేద బిడ్డల పెళ్లిళ్లకు ఆసరాగా ఉన్న ఈ పథకం చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు ఆర్థిక భారం పడనుందని వారిలో అభద్రత భావం నెలకొందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై బి ఆర్ ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ,, బీసీ మైనారిటీ కుటుంబానికి రూ 1,16,116 ఆర్థిక సహాయం అందించేవారని సకాలంలో అర్హులకు ఆర్థిక సహాయం అందేదని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో గత కొన్ని నెలలుగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా చెక్కులు మంజూరు కావడం లేదని ఉన్నఫలంగా పథకాన్ని నిలిపివేయడంతో పేదలు అయోమయానికి లోనవుతున్నారని వారికి ఏది జరిగిన అందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అప్పులు చేసి పెళ్లి చేసి ఆత్మహత్యలు చేసుకునే కుసాంస్కృతీని ప్రభుత్వం తీసుకువస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం ఇచ్చి మాట తప్పిందని తులం బంగారం ఊసేలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి జీ నాగేందర్ గౌడ్, సీనియర్ నాయకులు అంత మొల్ల దయాకర్ రెడ్డి, సయ్యద్ గౌస్, శాంతి కుమార్, పోలీస్ మహేశ్వర్ రెడ్డి, కావలి రాజు, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, పిర్దోస్ ఖాన్, సంతోష్ ఇబ్రహీం, సంతోష్ కుమార్, కెసిఆర్ సేవాదల్ అధ్యక్షులు మాణిక్య రెడ్డి, వనంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నారాయణరెడ్డి, జగన్, పాండు, నగేష్, ఆసిఫ్, ప్రకాశం ,మల్లేశం, శేఖర్, వేమారెడ్డి, ముకుంద రెడ్డి, బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పెంటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మిని ఆపేస్తే ఆడబిడ్డలను అవమానించినట్టే

**జవహర్ నగర్**
**మాజీ మేయర్ మేకల కావ్య**

**జవహర్ నగర్, ఆగస్టు 17 (నినాదం):** కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేయాలని చూడడం దారుణమని యావత్ తెలంగాణ ఆడబిడ్డలను అవమానించినట్టేనని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య మండిపడ్డారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటంకాలు కలిగించడానికి నిరసిస్తూ ఉమ్మడి జవహర్ నగర్ లోని మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రజా పరిపాలన కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మేకల కావ్య మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకంలో ప్రతి ఇంట్లో కేసీఆర్ పెద్దన్నలా మేనమామలా నిలిచారని దేశ చరిత్రలోనే ఈ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది కుటుంబాలకు భరోసా కల్పించకుండా పథకాలను ఉద్దేశపూర్వకంగా ఎత్తివేయ డం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిట్టా శ్రీనివాసరెడ్డి సుధాకర్ చారి, ప్రసాద్, పంతంగి సిద్ధులు యాదవ్, వెంకటేష్, అహ్మద్ పాషా, లక్ష్మణ్, ఎల్ల స్వామి పాల్గొన్నారు.

## కారు చెట్టును ఢీకొని

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి





**చేవెళ్ల, ఆగస్టు 17 (నినాదం):-** చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గుడిపూడి హరీష్ (38) మృతి చెందాడు. హైదరాబాద్ నార్సింగి, గండిపేట్ పరిధిలో నివసించే హరీష్ రామన్నగూడకు కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఏలిపాటి కావ్య (35) నడుపుతున్న కారు వేగంగా, అజాగ్రత్తగా వెళ్లడంతో అదుపుతప్పి చెట్టును ఢీకొన్నట్లు హరీష్ తండ్రి వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదంలో హరీష్‌కు తీవ్ర గాయాలై మృతి చెందగా, కావ్యకు కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సామాజిక సమానత్వం కోసం

# పోరాడిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 17,(నినాదం):** సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వీరుడు, ధైర్యసాహసాలకు ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ డైరెక్టర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం లింగోజీగూడ డివిజన్ గౌడ్ సంఘం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా డివిజన్కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందికంటీ శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె రవి కుమార్ గౌడ్, రామ్మోహన్ గౌడ్, సామ రంగా రెడ్డి, లక్ష్మి ప్రసన్న, అంబాల మల్లేష్ గౌడ్, బేరబాలకిషన్, మహేందర్ యాదవ్, శంకర్ యాదవ్, వేములయ్య గౌడ్ , కొత్త మహేష్ గౌడ్, జహంగీర్ బాబా గౌడ్, సంగం అధ్యక్షులు జాజుల చంద్రమోహన్ గౌడ్, గౌడ సంగం కార్యవర్గ సభ్యులు, సంగం సభ్యులు పాల్గొన్నారు

## 18 న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

### - కలెక్టర్ ప్రదీప్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17(నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఈ నెల 18న సంగారెడ్డి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా 18 న ఉదయం 10:30 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పుష్ప మాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు కార్యక్ర˘మంలో పాల్గొని విజయ వంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా పోతురాజు సుధీర్



**వికారాబాద్, ఆగస్టు 17(నినాదం ):** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బి వి హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా నవాబుపేట మండలంలోని చిట్టి గిద్ద గ్రామానికి చెందిన పోతురాజు సుధీర్ నియమించారు. ఈ మేరకు సోమవారం వికారాబాద్ లో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పోతురాజు సుధీర్ కు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పోతురాజు సుధీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడోసారి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షు కొల్లూరి ఈదయ్య బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు తోపాటు సంఘం వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆదేశాల మేరకు నడుచుకుంటూ వికారాబాద్ జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి కృషి చేస్తానని త్వరలోనే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని పూర్తిచేసుకొనున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న అన్ని మండలాలలోనూ నూతన కార్యవర్గాలను ప్రకటించి రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు.

## పెండింగ్ ఆసరా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి




**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం):** ఏడున్నరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్ దరఖాస్తులను వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4,000 చొప్పున పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. డి. మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. సురేష్‌కుమార్, సాయికుమార్ పాల్గొన.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**-చిలుక మధురఉపేందర్ రెడ్డి**



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 17,(నినాదం):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. బోనాల పండుగ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో అభ్యుదయ మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల పండుగను పురస్కరించుకుని మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. కాలనీలో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చిట్టేడి పుష్పలతా రెడ్డి, డాక్టర్ అర్చనా రెడ్డి, ట్రెజరర్ కె. కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్ గీతా రెడ్డి, జాయింట్ సెక్రటరీ అన్నపూర్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహుడు పాండుకు ఘన నివాళి

**-"కెఎం. పాండు" విగ్రహం వద్ద నివాళులర్పించిన కుటుంబ సభ్యులు పార్టీ నేతలు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17( నినాదం ):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ ప్రధాన రహదారిలోని స్వర్గీయ "కె.ఎం.పాండు" విగ్రహం వద్ద నిర్వహించిన కె.ఎం.పాండు 81 వ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని వారి నాన్నగారైన కె.ఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మహానేత సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మి విద్యావ్యాప్తికై కృషిచేసి వారి ఇళ్లలో జ్ఞానజ్యోతిని వెలిగించిన మహానేత కెఎం.పాండు అని అన్నారు. వారి ఆశయ సాధనలో భాగంగానే ఒకేషనల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా ఉన్న కేఎం.పాండు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ "జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఏర్పాటుచేయించి అభివృద్ధి చేసిన ఘనత పాండు కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కె.ఎం.పాండు అభిమానులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతర పోరాటం

**-సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, ఆగస్టు 17 (నినాదం ):** కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం నార్సింగి సర్కిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నినాదాలను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రైతులు యువత విద్యార్థులు కార్మికులు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల సమస్యల ను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని వ్యవసాయ రంగంలో ఆదుకునే పరిస్థితి లేదన్నారు.

రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. చదువుకున్న లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి చర్యలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో వ్యక్తి రిమాండ్

**వికారాబాద్, ఆగస్టు 17(నినాదం ):** నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగతనం కేసును మోమిన్ పేట ఎస్సై భరత్ భూషణ్. త్వరగతిన ఛేదించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం ఎస్ ఐ తెలిపిపారు. మేకవనంపల్లి గ్రామంలో ఈ నెల 15 న అర్ధ రాత్రి సమయంలో లచ్చ నాయక్ తాండ, కు చెందిన విస్లావత్, కిరణ్, ఏదైనా చేసి డబ్బు సంపాదించాలనే యోచనతో దొంగతనం చేయాలని భావించాడు. ఈ నేపథ్యంలో మేక వనం పల్లి గ్రామంలో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఒక ఇంటిలోకి, ప్రవేశించి బీరువా నుండి ఆరు తులాల బంగారం రెండు మొబైల్ ఫోన్లు అపహారించాడు. ఈ నేపథ్యంలో భాదితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న ఎస్ ఐ దర్యాప్తును ముమ్మరం చేశారు. దొంగతం కేసును ఛేదించారు. వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భం గా ఎస్ ఐ పలు సూచనలు చేశారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## నాగుల పంచమి ప్రత్యేక పూజలు



**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం):** అల్వాల్ సర్కిల్ లోతుకుంటలోని గణేష్ ఆలయంలో నాగుల పంచమి సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించి ఆశీస్సులు కోరారు. అదేవిధంగా అల్వాల్ పట్టణంలోని పలు కాలనీలలో మహిళలో నాగదేవత గుళ్లలో, నాగుల పుట్టలో పాలు పోసి ప్రత్యేకంగా పూజలు చేసారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి : కబీర్ దాస్ గౌడ్



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 17,(నినాదం):** అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర బీజేపీ నాయకులు కబీర్ దాస్ గౌడ్ అన్నారు. సరూర్ నగర్ లో భగత్ సింగ్ నగర్ లో జరిగిన బోనాల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తొట్టెల ఊరేగింపు వేడుకలకు కబీర్ దాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఝాన్సీ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ



**జవహర్ నగర్ ఆగస్టు 17 ( నినాదం):** మేడ్చల్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఝాన్సీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లోని మోహన్ రావు నగర్ కాలనీకి చెందిన ఝాన్సీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల నుంచి మొత్తం 39 మంది విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-18 విభాగంలో పూర్వ విద్యార్థి మొగిలిపాక సంతోష్ లాంగ్ జంప్‌లో మూడో బహుమతి సాధించారు. పదో తరగతి విద్యార్థి యు రమేష్ హైజంప్‌లో ద్వితీయ బహుమతి సాధించగా, తొమ్మిదో తరగతి విద్యార్థి డి. ప్రణయ్ లాంగ్ జంప్‌లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల కరస్పాండెంట్ కురుమ అరుణ్ కుమార్ యాదవ్ అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

## భీమదేవరపల్లి మండలంలో ప్రజావాణి

### -21 ఫిర్యాదులు.. ఏడుగురు శాఖల అధికారులు గైర్హాజరు



**భీమదేవరపల్లి, ఆగస్టు 17 (నినాదం):**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి 21 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమానికి 16 శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అయితే ఏడు శాఖల అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగించాలి

### -బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



**భీమదేవరపల్లి, ఆగస్టు 17 (నినాదం):**
కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో నిరసన, రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ.. ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ ద్వారా లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని, పథకాన్ని కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంగ సంపత్, ఎర్రబెల్లి తిరుపతిరావు, గద్ద కుమారస్వామి, బొల్లంపల్లి అజయ్ కండె సుధాకర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్‌లోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (భౌరమ్మ గుడి) దేవాలయంలో జరుగు తున్న వార్షికోత్సవ కార్యక్రమాల్లో శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. స్వామివారి సందేశంతో భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తిభావం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"

# క్రికెట్ టోర్నమెంట్‌ను జయప్రదం చేయండి

**సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా ఆగష్టు 21,22 తేదీలలో సంగారెడ్డిలో క్రికెట్ టోర్నమెం ట్ని జయప్రదం చేయాలన్నారు. తెలం గాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షులు బంగారు కృష్ణ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబీలో క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం విడుదల చేశారు .. ఈ సంద ర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ ఆత్మగౌరవం కోసం ఢిల్లీ పీఠాన్ని గడ



గడ లడించి గోల్కొండ కోట మీద జెండా ఎగురవేసిన తెలంగాణ మొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఆగష్టు 21,22తేదీలలో జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నా ము అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనాలన్నారు.. వివరాలకు 9502151996, 84998 36851, నంబర్స్ కి సంప్రదించాల న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ జిల్లా కార్యదర్శి చింతల సాయి కుమార్, బాబు జగ్జీవన్ రామ్ సమత సంగం జిల్లా కార్యదర్శి ఎల్. వేణు గోపాల్, సమద్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి




### -ఎంపీడీవో బన్సీలాల్
### -ప్రజావాణిలో 3 ఫిర్యాదులు స్వీకరణ

**చేవెళ్ళ, ఆగస్టు 17( నినాదం):-** చేవెళ్ళ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బన్సీలాల్, ఎమ్మార్వో కృష్ణయ్య సూచించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో 3ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. అందులో విద్యుత్ శాఖ సంబంధించి 1, పంచాయతీరాజ్ సంబంధించి 1, వ్యవసాయ శాఖ సంబంధించి 1 ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... చేవెళ్ల మండల పరిధిలోని ప్రజలంతా ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి



**మల్కాజిగిరి, ఆగష్టు 17 (నినాదం):**
గీత కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కొరకు నిర్వ హిస్తున్న అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (టీకేజీకేఎస్) నాయకులు పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు డాక్టర్ చింతల మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆగస్టు 2న మానుకోట (మహబూబాబాద్) నుండి ప్రారంభమైన రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర అన్ని జిల్లాల మీదుగా సాగుతూ, ఈ నెల 18వ తేదీన మల్కాజిగిరికి చేరుకుంటుందని తెలిపారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌కు యాత్ర ముగింపు చేరుకుంటుందని వివరించారు. ఈ మహా బస్సుయాత్రలో గౌడ సోదరులతో పాటు బహుజన కులస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలైన పెన్షన్ రూ. 4,000 కు పెంపు, ప్రమాద బీమా,ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంపు, 50 ఏళ్లు పైబడిన గీత కార్మికులందరికీ పెన్షన్ మంజూరు, తాటి, ఈత వనాల పెంపకానికి భూమి కేటాయింపు, బడ్జెట్ నిధుల విడుదల, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా రూ. 20 కోట్లు వెంటనే చెల్లించడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కప్పల లింగం గౌడ్, జిల్లా కోశాధికారి సట్ట ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బబ్బూరి వేణుగోపాల్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# నిండు గర్భిణి బైరు అనిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది డ్యూటీ డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి
### -మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు



**సంగారెడ్డి ప్రతినిధి ఆగష్టు 17(నినాదం):** జిల్లాలోని అందొల్ నియోజకవర్గం చౌటకూర్ మండలము బద్రి గూడెం గ్రామములో మృతి చెందిన నిండు గర్భిణి బైరి అనిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూర్ర సంతోష్ మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ అధ్యక్షతన సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు హాజరై కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు., ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు గర్భిణి భైరీ అనిత సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి 10.08.2026 తేదీ నాడు అస్పత్రి లో జాయిన్ కావడం జరిగింది. ఐతే సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి లో సిబ్బంది నిర్లక్ష్యం వలన 12.08.2026 నాడు మృతి చేసింది. ఈ విషయంపై సంగారెడ్డి జిల్లా మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా స్పందించడం కరువైంది. అందోల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలిచిన మంత్రి బద్రిగూడెం గ్రామానికి వచ్చి పరామర్శించడం జరగలేదు. నిండు గర్భిణి భైరీ అనిత మృతి కారణంగా కుటుంబం శోక సంద్రంలో మునిగింది. ఈ సంఘటన పై ఆస్పత్రి సిబ్బంది పై సమగ్ర విచారణ జరపాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు. మరియు ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్పందించి కుటుంబ సభ్యులకు 25 లక్షలు నష్ట పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆందోల్ నియోజకవర్గం ఇన్చార్జి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎం ఆర్ పి ఎస్ ఆ ఎం ఎస్ పి నాయకులు గందగల్ల వీరయ్య మాదిగ,, కొండాపూర్ మండల ఇంచార్జ్ కందుకూరి వినయ్, మునిపల్లె మండల కోఆర్డినేటర్ జంగం నవీన్, రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, ఆగస్టు 17(నినాదం ):** ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 113 దరఖాస్తులను స్వీకరించారు. పెన్షన్, భూసమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, , సంబంధిత శాఖలకు సంబంధించి ధరఖాస్తు లను స్వీకరించారు. ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని ,ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని, శాఖ ల వారిగా పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈరోజు నుండి ప్రతి మండలం లో ఏం పి డి ఓ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, మండలాల లో ఉండే ప్రజలు ప్రతి సోమవారం మండలాల్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని' మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా జిల్లాకు ఉన్న లక్ష్యం మేరకు సంబంధిత అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గుట్టూర్,జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ స్వర్ణ లత, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### హుజూర్నగర్ టౌన్ ఐఎన్టీయూసీ పగ్గాలు

# మద్దం నాగేందర్‌కు కార్మిక సమస్యలపై పోరాడతా

## మద్దం నాగేందర్ ముదిరాజ్



**హుజూర్నగర్ టౌన్, ఆగస్టు 17( నినాదం):** హుజూర్నగర్ ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడిగా మద్దం నాగేందర్ ముదిరాజ్ నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన గౌరవ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా మద్దం నాగేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పట్టణ ఐఎన్టీయూసీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని, కార్మికులకు అండగా ఉంటూ ఐఎన్టీయూసీని ప్రజల్లో మరింత బలోపేతం చేస్తానని అన్నారు. అదే సమ యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నియోజకవర్గ అధ్య క్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు ముక్కం టి, ఐఎన్టీయూసీ నాయకుడు చింతకా యల రాము, ఫార్వర్డ్ రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జాన య్య, పెట్టి వెండర్ ఫ్రూట్ మార్కెట్ ఉపా ధ్యక్షుడు గౌని లింగరాజు, కోశాధికారి ఎస్.కె. ఉస్మాన్, కమిటీ సభ్యులు ఎస్.కె. నాగుల్ మీరా, రబ్బాని పాల్గొన్నారు.

### కోదాడలో తొలి ప్రజావాణికి

# ఐదు ఫిర్యాదులు



**కోదాడ,ఆగస్టు 17 (నినాదం):** కోదాడ మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో సోమవారం తొలి ప్రజా వాణి కార్యక్రమం నిర్వ హించారు. మండలం లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి మూడు, రెవెన్యూ శాఖకు రెండు ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి గణపవరం మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులు, చిమిర్యాలలో ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధి, ఆస్తి మార్పిడికి సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి గణపవరం, గుడిబండ గ్రామాల్లో భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఇస్మాకు హుస్సేన్ సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### 80 ఏళ్ల రావిచెట్టుకు

# శాశ్వత రక్షణ కల్పించాలి



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దతాం డ్రపాడు గ్రామ నడిబొడ్డున ఉన్న 80 సంవత్స రాల పురాతన రావిచెట్టును సంరక్షించడంతో పాటు, చెట్టు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి పురాతన రచ్చకట్టను పునర్నిర్మించేందుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు సోమవారం రాజోలి మండల ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.రావిచెట్టు చుట్టూ కొందరు వ్యక్తులు కమర్షియల్ షాపులు, కాంపౌండ్ వాల్ తదితర నిర్మాణాలు చేపట్టి ఆక్రమణలకు పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపించారు.పురాతన రచ్చకట్టను ధ్వంసం చేసి, అనంతరం రావిచెట్టును నరికివేసేందుకు కూడా ప్రయత్నించారని తెలిపారు.ఈ విషయంపై గ్రామసభలు, ప్రజా విచారణలు నిర్వహించగా గ్రామస్తులంతా ఏకగ్రీవంగా రావిచెట్టును రక్షించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.చెట్టు నరికివేతకు చేసిన ఆన్‌లైన్ దరఖాస్తును గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు అటవీ శాఖ అధికారులు రద్దు చేసినప్పటికీ, ఆక్రమణలపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆక్రమణలను తొలగించి గ్రామపం చాయతీ నిధులతో రచ్చకట్టను పునర్నిర్మించాలని కోరారు.నిధులు అందుబాటులో లేకుంటే గ్రామస్తులే చందాలు సమకూర్చుకొని రచ్చకట్ట నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.80 ఏళ్ల పురాతన రావిచెట్టును గ్రామ వారసత్వ సంపదగా గుర్తించి శాశ్వత రక్షణ కల్పించాలని అధికారులను కోరారు.

## పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక



**అచ్చంపేట, ఆగస్టు 17 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సర్కిల్ పరిధి లో పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక జరిగింది. అచ్చంపేట సర్కిల్ నుండి సుమారు నలుగురు అభ్యర్థులు పోటీ చేయగా మద్దూరి రమేష్ యాదవ్ కానిస్టేబుల్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సిఐ నాగరాజు బాధ్యత వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 96 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోటీలో నిలబడి విజయం సాధించిన అభ్యర్థి మద్దూరి రమేష్ ను డిఎస్పి శ్రీనివాసులు, అభినందించారు.

## బొంతు వెంకటేశ్వరరావుకు నివాళులు



**వేంసూరు, ఆగస్టు 17 (నినాదం):** వేంసూరు మండలం జయలక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బొంతు గిరి తండ్రి, ఇటీవల మృతి చెందిన బొంతు వెంకటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, జయలక్ష్మీపురం సర్పంచ్ గడిపర్తి శ్రీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## శివాలయంలో విశేష పూజలు



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 17:(నినాదం):** బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వరాలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు గణేష్ మహారాజ్, అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సంతోష్ శర్మ మంత్రోచ్చారణల మధ్య భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పంచామృతాభిషేకాలు, బిల్వార్చన, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు పటేల్, ఈవో నాయకం రాములు, గణేష్ మహారాజ్, శివ మహారాజ్, భక్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రజావాణి ప్రారంభం

**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 17:(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాలూరా మండల కేంద్రంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నోడల్ అధికారి, ఎంపీడీవో నరసయ్య, తహసిల్దార్ అజ్మత్ నవాజ్ ప్రారంభిం చారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 8 వినతులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు.

# నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి -సుశీకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి



**కల్వకుర్తి, ఆగస్టు 17 (నినాదం):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తుక్కు గూడ లో ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగం గానీ , ప్రైవేట్ ఉద్యోగం గానీ ఏదో ఒక ఉద్యోగం చేస్తూ కుటుంబంలో ఆర్థిక స్థిరత్వాన్ని పొందాలన్నారు. యువతకు ఉపాధి కల్పించడం, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. మాలాంటి ఎంతో మంది యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ మాకు తోడ్పాటునందిస్తున్నందుకు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి కి యువత ఎల్లవేళలా ఋణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూ కు ఆమనగల్ మండలం నుండి 8 మంది ,తలకొండపల్లి మండలం నుండి ముగ్గురు 3 వెల్దండ మండలం నుండి 11 మంది నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 22 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈకార్యక్రమంలోకంపెనీ ప్రతి నిధులు వీర, శ్రీనివాస్ మరియు ఐక్యత పౌండేషన్ సభ్యులు శ్రీరాములు, చంద్రశేఖర్ ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్‌లపై ప్రధాన మంత్రి ఫొటో ముద్రించాలి..



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జోగులాంబ గద్వాల పట్టణంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ గారి ఫొటో కచ్చితంగా ఉండాలని అన్నారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని మండి పడ్డారు. ప్రధాని మంత్రి మోదీ గారి ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. దేశంలోని పేద, నిరుపేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం (చీఖీూా), 2013 ద్వారా పేదలకు ఆహార ధాన్యాలను అందిస్తోం దని అన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశవ్యాప్తంగా ఉచిత ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 81.35 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాలు అందుతున్నాయి.

# కల్యాణలక్ష్మి బకాయిలు విడుదల చేయాలి





## -పేద ఆడబిడ్డలకు అండగా నిలవాలి.. తులం బంగారం హామీ అమలు చేయాలి -మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, ఆగస్టు 17 (నినాదం):** కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాన్ని వెంటనే పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకం ఆర్థిక భరోసాగా నిలిచిందన్నారు. ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం అందించకపోవడంతో పేద కుటుంబాలు అప్పులు చేసి వివాహాలు జరిపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అందించిన రూ.1,00,116 సాయాన్ని సైతం సకాలంలో అందించలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన వారికి ఆర్థిక సాయం విడుదల చేయాలని కోరారు. పథకం అమలులో ఏవైనా సాంకేతిక, చట్టపరమైన సమస్యలు ఉంటే ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. పేద ఆడబిడ్డల సంక్షేమానికి సంబంధించిన పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాన్ని పునరుద్ధరించి పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నయీమ్, నరేష్, కవిత రాధారెడ్డి, నల్ల భూపాల్‌రెడ్డి, జానకిరామాచారి, దొంగరి లక్ష్మీనారాయణ, తుమ్మలపల్లి అజంతా భాస్కర్, తాళ్లూరి పద్మ శ్రీనివాస్, విజయలక్ష్మి, గణపవరం సర్పంచ్ పొట్టా విజయాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వారసులకు తెలియకుండా భూ బదలాయింపు చేసిన తహసీల్దార్ పై కలెక్టర్ విచారణ

**గద్వాల ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని పులికల్ గ్రామ శివారులో భూమి బదలాయింపు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పులికల్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 228/జలో 2.11 గుంటల భూమిని మద్ది హనుమక్క, పీచు పుల్లయ్య కుటుంబ వారసులకు తెలియకుండా ఇతరులకు బదలాయించారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. తమ



కుటుంబానికి సంబంధం లేని వ్యక్తులకు ఫ్యామిలీ మెంబర్ మాన్యువల్ ద్వారా భూమి మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం సదరు భూమిని కుర్వ నర్సింహులు సహా మరో ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేయడం అన్యాయమని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై తహసీల్దార్ పాత్రపై కూడా ఆరోపణలు ఉన్నందున జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ ఐజ నాయకుడు రాజు మాదిగ డిమాండ్ చేశారు. భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, కుటుంబ వారసత్వ వివరాలు, మాన్యువల్ ద్వారా జరిగిన నమోదు, అనంతరం జరిగిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. బాధిత కుటుంబ సభ్యులు కూడా తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ప్రజావాణిలో ఎంపీడీవో భాస్కర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో లెనిన్ బాబు, నక్క నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉప్పల దేవన్న, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సైనికులకు సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం) :** టి ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ మండలం పెగడపల్లి గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముగ్గురు సైనికులు సైనికులు బడూరి నర్సారెడ్డి ,ఆరి రామకృష్ణ, సార్గం సంజీవరెడ్డి, ముగ్గురు రైతులు మంద నర్సింలు, కామిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఎస్ కే బాబు మియా లను ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం మాట్లాడుతూ అమ్మ నాన్నల ఆశీర్వాదంతో సామాజిక సహకారంతో ఇంతవరకు 106 మంది సైనికులను, 106 మంది రైతులను ,వారి వారి ప్రాంతాలలో సన్మానం చేశామన్నారు. ప్రజలలో దేశభక్తి పెంపొందించుట వారి సేవకు గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ మా కుటుంబ సభ్యుల సహకారంతో దీన్ని కొనసాగిస్తామన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ లక్కంపల్లి సంజీవన్ రావు, బోధన్ వ్యాపారవేత్త షికారి గంగాధర్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తోట శ్రీకాంత్, స్వచ్ఛంద సేవకులు రేఖ గిరిధర్ , సామాజిక కార్యకర్త చల్ల గంగాధర్, ఆర్గానిక్ వ్యవసాయంలో విశేష కృషి చేస్తున్న మాజీ సైనికుడు, వ్యవసాయదారుడు, వడ్డేపల్లి జై జవాన్ ఆ గ్రూప్ ఫారం నిర్వాహకులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.